కర్ణాటక ప్రభుత్వం

# తెలుగు మంజరి

ప్రథమ భాష - తెలుగు

**TELUGU FIRST LANGUAGE**

**7**

ఏడవ తరగతి

భాగం - ౨

**పరిష్కృత ప్రతి**

**(Revised)**

@KTBS NOT TO BE REPUBLISHED

**KARNATAKA TEXT BOOK SOCIETY (R.)**
6th Cross, Malleshwaram
Bangalore - 560 003.

# విషయ సూచిక

C1E1I9


| క్ర.సం. | పద్య భాగం | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 6. | విశాల భారతదేశం | డా. దాశరథి కృష్ణమాచార్యులు | 58 |
| 7 | పిసినారి వాడు – పసిడిమూట | నాళం కృష్ణారావు | 64 |
| 8. | చూడామణి ప్రదానం | గోనబుద్ధారెడ్డి | 69 |
| 9. | సంక్రాంతి | రాయప్రోలు సుబ్బారావు | 74 |
| 10. | దానగుణం | బమ్మెరపోతన | 78 |
| క్ర.సం. | గద్య భాగం | | పుట సంఖ్య |
| 6. | భక్త మార్కండేయ | | 86 |
| 7 | దురాశ | చిన్నయసూరి | 92 |
| 8. | గణతంత్ర దినోత్సవం | | 97 |
| 9. | డా॥ కె. ఎల్. రావు | | 104 |
| 10. | నన్నయభట్టు | | 108 |


@KTBS NOT TO BE REPUBLISHED

# 6. విశాల భారతదేశం

F4Z9I8

- డా. దాశరథి

కవి పరిచయం:

దాశరథిగా ప్రసిద్ధులైన డా. దాశరథి కృష్ణమాచార్యులు 1926లో వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ తాలూకా గూడూరు గ్రామంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు వెంకటమ్మ, వెంకటాచార్యులు. అగ్నిధార, తిమిరంతో సమరం, ఆలోచనాలోచనాలు, కవితాపుష్పకం, రుద్రవీణ, అమృతాభిషేకం, మహాంధ్రోదయం, పునర్నవం, దాశరథీశతకం, దాశరథీబాలగేయాలు మొదలైనవి వీరి రచనలు.



వీరు 1977 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్థానకవిగా నియమితులయ్యారు. ఈయన 5-11-1987 లో కీర్తిశేషులయ్యారు.

మతసామరస్యాన్ని, జాతీయ భావాన్ని పెపొందించడం ఈ పాఠం ఉద్దేశం.

విశాల భారతదేశం మనది
హిమాలయాలకు నిలయమిది
ఇలాంటి దేశంలో ప్రజలంతా
విశాల హృదయంతో మెలగాలి ॥ విశాల ॥

మతాలు వేరయితేనేమి
భాషలు వేరయితేనేమి
భారతీయులం అందరం
భారతదేశం సుందరం ॥ విశాల ॥

© KTBS NOT TO BE REPUBLISHED

ద్వేషం రోషం తొలగాలి
ప్రేమా స్నేహం వెలగాలి
బుద్ధ గాంధీలబోధనలే
తొలగించును మన వేదనలే ॥ విశాల ॥

ప్రేమపతాకం చేబూని
ఐక్యపథంపై పయనిద్దాం
త్యాగశక్తి మన మహాయుధంగా
దేశ శత్రువులను ఎదిరిద్దాం ॥ విశాల ॥

కూలీ, రైతూ, మేధావి
చేయి చేయి కలపాలి
పల్లె పట్నం ఏకంగా
ప్రగతి పథంపై కదలాలి ॥ విశాల ॥

అనారోగ్యమూ అవిద్యనూ
అసమానతనూ తొలగించాలి
ప్రజాస్వామ్యమును కాపాడాలి
సామ్యవాదమును సాధించాలి ॥ విశాల ॥

NOT TO BE REPUBLISHED @KTBS

భావం :

1. మనది విశాలమైన భారతదేశం. ఇది హిమాలయాలకు పుట్టినిల్లు. ఇలాంటి భారత దేశంలో ప్రజలందరు విశాలమైన దృక్పథంతో మెలగాలి

2. మన మతాలు, భాషలు వేరైనప్పటికీ మనమంతా భారతీయులం. మన భారతదేశం విశిష్టమైంది.

3. ఎదుటివారిపైన కోపం, ద్వేషం విడనాడి, ప్రేమ, స్నేహ భావనలతో జీవించాలి. బుద్ధుని, గాంధీ బోధనలు మనకు శాంతిని చేకూరుస్తాయి.

4. ప్రేమ అనే జెండాను చేత పట్టుకొని ఐకమత్యంతో పయనిద్దాం. త్యాగమనే శక్తిని ఆయుధంగా చేసుకొని శత్రువులను ఎదిరిద్దాం.

5. కూలీలు, కర్షకులు, మేధావులు కలిసిమెలసి పనిచేసినప్పుడే పల్లెలు పట్నాలు అభివృద్ధిచెందుతాయి.

6. మనమంతా కలిసి అనారోగ్యం, అవిద్య, అసమానతలను తొలగించడానికి పాటుపడాలి. ప్రజాస్వామ్యం, సామ్యవాదం సాధించుకోవాలి.

@KTBS NOT TO BE REPUBLISHED

కొత్త పదాలు :

| | | | |
|---|---|---|---|
| ప్రసిద్ధులు | సత్కరించు | నిలయం | ప్రగతిపథం |
| మేధావి | కీర్తిశేషులు | వేదన | పతాకం |

**వీటికి అర్థాలు తెలుసుకోండి.**

ప్రసిద్ధులు= బాగా పేరుమోసినవారు; సత్కరించు= గౌరవించు, సన్మానించు; నిలయం=నివాసం, ఇల్లు; ప్రగతిపథం= ప్రజాజీవన విధానంలో ముందడుగు వేసే మార్గం; మేధావి= తెలివిగలిగినవ్యక్తి; కీర్తిశేషులు= చనిపోయినవారు; వేదన= కష్టం, దుఃఖం; పతాకం=జెండా; ప్రజాస్వామ్యం= ప్రజలు స్వేచ్ఛా స్వతంత్ర్యాలతో తమను తాము పాలించుకోవడం; సామ్యవాదం= ధనిక, పేద తారతమ్యం లేకుండా అందరూ సమానమని చెప్పే సిద్ధాంతం.

## అభ్యాసాలు

I. కింది ఖాళీలను నింపండి.

1. విశాల.......................మనది.
2. ప్రజలంతా...................హృదయాలతో మెలగాలి.
3. ద్వేషం...................తొలగాలి.
4. ప్రేమపతాకం......................... ఐక్యపథంపై పయనిద్దాం.
5. కూలీ, రైతూ, మేధావి....................కలపాలి.

II. కింది మాటలకు వ్యతిరేక పదాలు రాయండి.

1. ప్రేమ ×
2. ఆరోగ్యం ×
3. శత్రువు ×
4. సమానత ×
5. పల్లె ×

III. కింది వాటిని జత చేయండి.

| | | |
|---|---|---|
| 1. విశాల హృదయంతో | (అ) పయనిద్దాం | (   ) |
| 2. ప్రేమా స్నేహం | (ఆ) తొలగించాలి | (   ) |
| 3. దేశ శత్రువులను | (ఇ) వెలగాలి | (   ) |
| 4. ఐక్యపథంపై | (ఈ) మెలగాలి | (   ) |
| 5. అసమానతనూ | (ఉ) ఎదిరిద్దాం | (   ) |

@KTBS NOT TO BE REPUBLISHED

IV. కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.

1. విశాలహృదయం
2. ప్రజాస్వామ్యం
3. మహాయుద్ధం

V. కింది ప్రకృతులకు వికృతులను రాయండి.

1. పట్టణం -
2. హృదయం -
3. రోషం -
4. విద్య -

VI. కింది పదాలను కలిపి రాయండి.

1. విద్య + అర్థి =
2. వారు + ఎక్కడ =
3. మనము + అందరం =
4. ఇంక + ఒకరికి =

VII. కింది పదాలను విడదీసి రాయండి.

1. హిమాలయం =
2. మహాయుద్ధం =
3. నిలయమిది =
4. ప్రజలంతా =
5. వేరైతేనేమి =

@KTBS
NOT TO BE REPUBLISHED

VIII. కింది పదాలకు పర్యాయ పదాలు రాయండి.

1. పతాకం..........................................................

2. పథం .............................................................

IX. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. భాషలు వేరైనా మనమందరం ఎవరం?
2. హిమాలయాలకు నిలయమేది?
3. ఒకే మార్గంలో మనం ప్రయాణించాలంటే దేనిని చేతబూనాలి?
4. ఎవరెవరు చేయి కలపాలి?
5. పల్లె పట్నం ఏకమై ఎటు కదలాలి?
6. ప్రజలందరూ ఎలాంటి మనసుతో మెలగాలి?
7. ఎవరి బోధనలు శాంతిని చేకూరుస్తాయి?
8. ప్రజస్వామ్యాన్ని ఎలా కాపాడాలి?
9. శత్రువులను ఏవిధంగా ఎదిరించాలి?

X. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలతో జవాబు రాయండి.

1. బుద్ధుడు, గాంధీజీ ఏమని బోధించారు?
2. దాశరథిగారు విశాల భారతదేశాన్ని ఏవిధంగా వర్ణించారు?

* ఉపాధ్యాయులకు సూచనలు:

1. పద్యానికి, గేయానికి ఉన్న తేడాలను విద్యార్థులకు తెలియజేయండి.
2. భారతదేశ పటంలో హిమాలయాలు ఎక్కడ ఉన్నాయో గుర్తింపజేయండి.
3. కొన్ని దేశభక్తి గేయాలను విద్యార్థులకు నేర్పించండి.
4. కొంతమంది దేశభక్తి నాయకుల గురించి పరిచయం చేయండి.

NOT TO BE REPUBLISHED ©KTBS

# 7. పిసినారివాడు - పసిడిమూట

I4X4U5

- నాళం కృష్ణారావు

కవి పరిచయం :

శ్రీ నాళం కృష్ణారావుగారు క్రీ.శ. 1881వ సంవత్సరం జనవరి 18వ తేదీన తూర్పుగోదావరి జిల్లాలోని మండపేటలో జన్మించారు. వీరు గొప్ప సంఘసేవకులే కాకుండా, తెలుగులో అనేక గ్రంథాలు రాశారు. ఈయన తెలుగువారికోసం రాజమండ్రిలో 1898లో గౌతమీ గ్రంథాలయాన్ని స్థాపించారు.

ఈ పాఠ్య భాగాన్ని శ్రీ నాళం కృష్ణారావుగారి 'మీగడ తఱకలు' నుంచి తీసుకోబడింది.

1. ఊరు వెలుపల, పాడు కోనేరు చెంత,
మనుజులెవ్వరు మసలని మారు మూల,
గుట్ట చాటున లోతైన గోయి త్రవ్వి,
పసిడి దాచెను పిసినారి ముసలి ఒకడు.

2. ప్రతి దినంబును వృద్ధుడు పాతు త్రవ్వి
మురిసిపడుచుండు బంగారు ముద్ద చూచి;
పొదల మాటున అది ఎల్ల పొంచి చూచి
దొంగ ఒక్కడు సర్వంబు దోచుకొనియె.

3. మరు దినంబున ముసలి వాడరుగుదెంచి
గోయి త్రవ్వంగ బంగారు మాయమయ్యె;
నెత్తి నోరును లబలబ మొత్తికొనుచు
గొల్లుమని ఏడ్చి అతడు గగ్గోలు పెట్టె.

4. అంత ఆతని అఱపుల ఆలకించి
పరుగు పరుగున పొరుగు వారరుగుదెంచి
ఏల ఏడ్చెదవీ లీల నేల పొరలి?
అనుచు ప్రశ్నింప, ఈరీతి పనవె అతడు.

NOT TO BE REPUBLISHED ©KTBS

5. ఏమి చెప్పుదు? ముప్పది ఏండ్ల నుండి
కూడబెట్టిన ధనమెల్ల గోతిలోన
దాచి ఉంచితి; ఎవ్వడో తస్కరుండు
పచ్చ పైకంబు మునుముట్ట మ్రుచ్చిలించె.

6. అనుదినంబును ఇచ్చటి కరుగుదెంచి
కాంచనంబును కాంక్షమై కాంచుచుందు
ఏమి చేయుదు అక్కటా! ఇంకమీద?
అంచు ముదుసలి కన్నీరు నించి చెప్పె.

7. అనుడు, ఆ మాటలకు వారలనిరి ఇట్లు;
పరుల కీయవు, కుడువవు, పైడి నీకు
ఏమి లాభంబు చేకూర్చె ఇంతదనుక?
అకట! ఉండిన ఊడిన ఒకటి కాదె.

8. ఇప్పుడైనను మించిన దేమికలదు?
పైడి కలచోట ఒక పెద్ద బండపాతి
కాంచు చుండుము నిత్యంబు కాంక్షతీఱ
అనుచు ముదుసలి వగ్గుతో అనిరి వారు.

©KTBS
NOT TO BE REPUBLISHED

కొత్త పదాలు :

| | | | |
|---|---|---|---|
| కోనేరు | పిసినారి | పాతు | మురిసిపడు |
| గగ్గోలపెట్టు | ఈలీల | పనవు | ఆలకించు |
| తస్కరుండు | మునుముట్ట | మ్రుచ్చిలించు | అనుదినము |
| కాంచనము | పసిడి | కాంక్షమై | అనుడు |
| పైడి | నిత్యము | ముదుసలివగ్గు | |

వీటికి అర్థాలు తెలుసుకోండి :

మసలని = తిరుగని; పసిడి = బంగారం; గగ్గోలుపెట్టి = పెద్దగా కేకలు పెడుతూ; ఈలీల = ఈవిధంగా; పనవె = ప్రలాపించె; తస్కరుండు = దొంగ; పచ్చపైకము = బంగారం; అనుదినము =ప్రతి రోజు; కాంచనము=బంగారం; మునుముట్ట = పూర్తిగా; ముచ్చిలించె = దొంగిలించె; కాంక్షమై = కోరికతో; పైడి = బంగారం; వగ్గు = బక్కచిక్కినవాడు; పాతు = గుంట.

## అభ్యాసాలు

I. కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.

1. పసిడిదాచెను .................. ముసలి ఒకడు.
2. దొంగ ఒక్కడు ..................... దోచుకొనియె.
3. కాంచనంబును ................... కాంచుచుండు.
4. అకట ఉండిన ................... ఒకటి కాదె!
5. కాంచు చుండుము నిత్యంబు ....................

II. కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.

పిసినారి  మురిసిపడు  అనుదినం  కాంచనం  కన్నీరు

III. కింది మాటలను విడదీసి రాయండి.

1. మనుజులెవ్వరు -
2. వాడరుగుదెంచి -
3. ఇప్పుడైనను -
4. ఏడ్చెదవీ లీల -

@KTBS NOT TO BE REPUBLISHED

IV. కింది పద్యపాదాలను పూరించండి.

1. ప్రతి దినంబును వృద్ధుడు పాతు త్రవ్వి

.......................................................................................

పొదల మాటున అది ఎల్ల పొంచి చూచి

.......................................................................................

2. అనుదినంబును ఇచ్చటి కరుగుదెంచి

.......................................................................................

ఏమి చేయుదు అక్కటా! ఇంకమీద?

.......................................................................................

V. కింది వాక్యాలను ఎవరు ఎవరితో అన్నారోలు వివరించండి.

1. ఏల ఏడ్చెదవీ లీల నేల పొరలి?
2. ఏమి చేయుదు అక్కటా! ఇంకమీద?
3. కాంచుచుండుము నిత్యంబు కాంక్షతీఱ.

VI. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. ముసలివాడు బంగారాన్ని ఎక్కడ దాచాడు?
2. ప్రతిరోజు అతను ఏమి చేసేవాడు?
3. దొంగ ఏమి చేశాడు?
4. ముసలివాడు పొరుగువారితో ఏమి చెప్పాడు?

VII. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

1. పిసినారి గుణగణాలను తెలియజేండి.
2. ఊరి ప్రజలు ముసలివానితో ఏమన్నారో వివరించండి.
3. ఈ పాఠం ద్వారా మీరు నేర్చుకున్న నీతి ఏమిటి?

© KTBS NOT TO BE REPUBLISHED

# 8. చూడామణి ప్రదానం

- గోన బుద్ధారెడ్డి

కవి పరిచయం:

తెలుగులో మొట్టమొదటి రామాయణ కర్త గోన బుద్ధారెడ్డి. ఈ కవి రాసిన రామాయణాన్ని రంగనాథ రామాయణం అని పిలుస్తారు. ఈ రామాయణం ద్విపద ఛందస్సులో రాయబడింది.

రంగనాథ రామాయణంలోని సుందరకాండ నుంచి ప్రస్తుత పాఠ్యభాగాన్ని తీసుకోబడింది. హనుమంతుడు త్రివిక్రముడై మళ్ళీ యథారూపం పొందటం వామనుడైన వృత్తాంతం ఈ పాఠ్యభాగంలోని ప్రధాన సారాంశం.

''ఈవు విచారింప ఇసుమంత గాని
లేవు; సముద్రమేలీల దాటితివి?

ఆరూఢ బల విక్రమాస్పదంబయిన
నీరూపమెట్టిదో నిజముగా జూపు;

ఏను నీ నిజరూపమేర్పడ జూచి
కాని నా తలమానికము నీకు నీయ;



అనిన ఆ హనుమంతుడాకాశమెల్ల
తన మేను నిండ ఉద్దండుడై పెరిగి,

అతి భీషణాకారుడగుచు నిల్చినను
అతివ చిత్తంబున అతిభీతి పొంది,

''అసమాన గాత్ర! ఓ అంజనాపుత్ర!
విసుమాన మీరూపు వెసదాచు'' మనుచు

హనుమంతు గొనియాడి, అతని దీవింప,
తన విశ్వరూపంబు తగజూచి సురలు

©KTBS NOT TO BE REPUBLISHED

వినుతింప అది దాచు వెన్నుండు వోలె
అనిలజుండంతలో అలతియై నిలిచె;

నిలిచిన హనుమంతు నెమ్మియై చేర
బిలిచి, లోకొంగున బిగియంగ ముడిచి

యున్న శిరోరత్న మొయ్యన విడిచి
అన్నాతి ప్రీతిమై అపుడొసంగుటయు,

వనిత శిరోమణి వలనొప్ప అంది
కొని, మ్రొక్కి, సీత వీడ్కొని వేడ్కనరిగె.

భావం :

"నిన్ను చూస్తే సామాన్యుడిగా కనబడుతున్నావు సముద్రాన్ని ఏవిధంగా దాటావు? చాలా బలపరాక్రమాలు కలిగిన నీ అసలు రూపం ఏమిటో చూపు. నేను నీ నిజరూపాన్ని చూసిగాని నా శిరోభూషణాన్ని నీకు ఇవ్వను" అని సీత పలుకగా, హనుమంతుడు ఆకాశం దాకా తన శరీరాన్ని పెంచి భయం కలిగే విధంగా మహా కాయుడై నిలువగా, అది చూసి భయపడిన సీత 'సాటిలేని శరీరం కలవాడా! ఓ అంజనా పుత్రుడా! వేగంగా పెరిగిన నీరూపం ఆశ్చర్యం గొల్పుతోంది' అంటూ హనుమంతుణ్ణి మెచ్చుకొని, అతణ్ణి దీవించింది.

తన విశ్వరూపాన్ని చూసి భయపడిన దేవతలు వేడుకొనగా తిరిగి తన నిజరూపాన్ని పొందిన శ్రీ మహావిష్ణువు లాగా వాయుపుత్రుడు వెంటనే తన నిజరూపంలో నిలువగా, సీత హనుమంతుణ్ణి దగ్గరకు పిలిచి తన చీరకొంగున ముడివేసి ఉన్న శిరోభూషణాన్ని తీసి ప్రేమతో ఇవ్వగా, హనుమంతుడు దానిని అందుకొని ఆమెకు మొక్కి, సీతనుంచి వీడ్కోలు తీసుకొని వెళ్ళాడు.

NOT TO BE REPUBLISHED @KTBS

కొత్త పదాలు :

| | | | | |
|---|---|---|---|---|
| ఈవు | భీషణ | అలతి | ఇసుమంత | అతివ |
| నెమ్మి | లీల | విసుమానము | నాతి | ఆరూఢ |
| వెస | ఉద్దండుడు | ఆస్పదం | వెన్నుడు | అనిలజుడు |
| ఏను | సురలు | అరుగు | | |

వీటికి అర్థాలు తెలుసుకోండి.

చూడామణి = తలమానికం, శిరోమణి, తలపై ధరించే ఒక ఆభరణం; ప్రదానము = ఇవ్వటం; ఈవు = నీవు; భీషణము = భయంకలిగించేది; అలతి = కొంచెం, అల్పం; ఇసుమంత = చాలా తక్కువగా; అతివ = స్త్రీ; లీల = విధం; గాత్ర = శరీరం కలవాడా; విసుమానము = ఆశ్చర్యం; అన్నాతి = ఆ స్త్రీ (సీత); ఆరూఢ = చాలా; వెస = వేగంగా; ఉద్దండుడై =చాలాపొడుగై; ఆస్పదము = నిలయం; వెన్నుడు=విష్ణువు; అనిలజుడు = హనుమంతుడు; ఏను = నేను; సురలు = దేవతలు; అరుగు=వెళ్ళు.

©KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

I. కింది మాటలకు వ్యతిరేక పదాలు రాయండి.

1. నిజం x
2. భీతి x
3. దీవించు x
4. సురలు x

II. కింది ఖాళీలను నింపండి.

1. నీ నిజరూపమేర్పడ జూచి కాని నా ............ నీకు నీయ
2. అనిలజుండంతలో ......................... నిలిచె.
3. వనిత ........................ వలనొప్ప అందికొని
4. మ్రొక్కి, సీత వీడ్కొని .........................

III. కింది పదాలను కలిపి రాయండి.

1. సముద్రము + ఏలీల =
2. రూపము + ఎట్టిదో =
3. రూపము + ఏర్పడ =
4. విక్రమ + ఆస్పదంబు =

IV. కింది పదాలను విడదీసి రాయండి.

1. భీషణాకారుడగుచు.
2. అపుడొసంగుట

V. కింది వాటికి పర్యాయ పదాలు తెలుసుకోండి.

1. అతివ= స్త్రీ, వనిత, మగువ.
2. హనుమంతుడు = అనిలజుడు, వాయుపుత్రుడు, చిరంజీవి.

@KTBS NOT TO BE REPUBLISHED

3. సీత = జానకి, మైథిలి, ధరణిజ.

VI. కింది వాటికి వ్యుత్పత్తి అర్థాలు తెలుసుకోండి.

1. అనిలజుడు = వాయుపుత్రుడు, హనుమంతుడు.

2. సురలు = చావులేనివారు, దేవతలు.

VII. కింది మాటలను ఎవరు ఎవరితో అన్నారో వివరించండి.

1. నీ నిజరూపమేర్పడ జూచి కాని నాతలమానికము నీకు నీయ.

2. అసమాన గాత్ర! ఓ అంజనాపుత్ర! విసుమాన మీ రూపు వెసదాచు.

VIII. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. సముద్రాన్ని దాటింది ఎవరు?

2. హనుమంతుడు విశ్వరూపాన్ని ఎవరికి చూపించాడు?

3. హనుమంతుణ్ణి కొనియాడింది ఎవరు?

4. సీత హనుమంతుడికి ఏమి ఇచ్చింది?

IX. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

1. తనవద్దకు వచ్చిన హనుమంతుడితో సీత ఏమంది?

2. హనుమంతుడు తన విశ్వరూపాన్ని ఏవిధంగా ఉపసంహరిచుకున్నాడు?

3. చూడామణి ప్రధాన పాఠ్య సారాంశం మీ మాటల్లో రాయండి.

© KTBS NOT TO BE REPUBLISHED

# 9. సంక్రాంతి

L2I1Q8

- రాయప్రోలు సుబ్బారావు

## కవి పరిచయం :

'ఏ దేశమేగినా... ఎందుకాలిడినా' అంటూ దేశభక్తిని కీర్తించిన రాయప్రోలు సుబ్బారావుగారు తెలుగువారి హృదయాలలో ఒక చిర స్థానం సంపాదించారు. వీరు 1892వ సంవత్సరం, మార్చి 13వ తేదీన గుంటూరు జిల్లాలోని గార్లపాడులో జన్మించారు. సుబ్బారావుగారు తెలుగులో నవ్యకథకు నాంది పలికిన యుగకర్త.

తెలుగుదనం నిండిన వాతావరణం, పల్లెసీమల సౌందర్యం, నుడికారంలో రమ్యత వీరి కవితకు ప్రత్యేకతలు. తృణకంకణం, కష్టకమల, స్వప్నకుమారం, శుకసప్తతి మొదలైన కృతులు అమలిన శృంగారానికి; ఆంధ్రావళి, జడకుచ్చులు, తెలుగుతోట దేశభక్తి భావనకు నిదర్శనం. నవ్య కవిత్వంలో శబ్ద రమణీయకతా ప్రాధాన్యాన్ని గుర్తించిన మొదటికవిగా వీరికి పేరు ఉంది.

ప్రస్తుత పాఠ్యభాగాన్ని 'పియూషిలహరి' అనే సంపుటంనుంచి తీసుకోబడింది.



వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి
వచ్చింది వచ్చింది లచ్చి సంక్రాంతి
తేనెవాకలు పాఱు తెనుగు వాడలకు
అందాలు పొంగేటి ఆంధ్ర భూములకు
వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి
వచ్చింది వచ్చింది లచ్చి సంక్రాంతి
పంటరాసులపైన పవళించి లేచి
తేట తటాకాల తీర్థమ్ములాడి
వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి
వచ్చింది వచ్చింది లచ్చి సంక్రాంతి

NOT TO BE REPUBLISHED © KTBS

పన్నె ముగ్గులు పెట్టి వాకిళ్ళముందు
పూదేనెతో చారు పోతామురారె
వెల్ల జాదుల వెల్లువీధి వేదికలు
గంపలతో పండ్లు నింపేమురారె
వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి
వచ్చింది వచ్చింది లచ్చి సంక్రాంతి
అరటి స్తంభాలతో అందగింతాము
బంతి పూదండలన్ భాగించుదాము
తామరాకులతోడ దళ్ళల్లుదాము
కలవకాడలతోడ మెలికలేతాము
వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి
వచ్చింది వచ్చింది లచ్చి సంక్రాంతి
చందనం బపరంజి బిందెలన్ నింపి
పసుపు కుంకుమలాకు పళ్ళాల బోసి
పొన్నాకు విస్తళ్ళ భోగంబు పెట్టి
ఆరగింపు మటంచు ఆమంత్రింతాము
వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి
వచ్చింది వచ్చింది లచ్చి సంక్రాంతి
కళ్యాణకంఠి ఈ కన్నె సంక్రాంతి
భోగాల బాల ఈ భోగి సంక్రాంతి
వేడకల్ విప్పార తోడి తెత్తాము
ప్రియమైన పాటలన్ పిలిచి వత్తాము
రావేమె రావేమె రాగాల కొమ్మ !
రావేమె రావేమె రతనాల బొమ్మ !

© KTBS NOT TO BE REPUBLISHED

కొత్త పదాలు :

తేనెవాక పవళించు తటాకము తీర్థమ్ములాడి
వన్నె మెలిక చందనం అపరంజి
ఆమంత్రించు కళ్యాణకంఠి

వీటికి అర్థాలు తెలుసుకోండి.

తేనెవాక = తేనె జల్లులు; వాడ = ఊరు; చందనం = గంధం;
పవళించి = పడుకొని; అపరంజి = బంగారం; తటాకము = చెరువు, కొలను.
అమంత్రించు = ఆహ్వానించు.

@KTBS
NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

I. వీటిని జత చేయండి.

| | | |
|---|---|---|
| 1. తేనెవాకలు పాఱు | పిలిచి వత్తాము | ( ) |
| 2. తామరాకులతోడ | పవళించి లేచి | ( ) |
| 3. వన్నె ముగ్గులు వెట్టి | తెనుగు వాడలకు | ( ) |
| 4. ప్రియమైన పాటలన్ | వాకిళ్ళ ముందు | ( ) |
| 5. పంటరాసులపైన | దళ్ళల్లుదాము | ( ) |

II. కింది ప్రకృతి వికృతులను తెలుసుకోండి.

1. కన్నె = కన్నియ
2. లక్ష్మి = లచ్చి
3. వర్ణము = వన్నె
4. స్తంభం = కంబం

III. కింది వాటిలో గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి.

1. చందనం, పసుపు, కుంకుమ, అపరంజి
2. తామర, కలువ, చేమంతి, అరటి.
3. కన్నె, వర్ణం, రంగు, వన్నె.

IV. కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.

1. వచ్చింది వచ్చింది ................. సంక్రాంతి.
2. పంటరాసులపైన .................. లేచి.
3. గంపలతో ................ నింపేమురారె.
4. అందాలు పొంగేటి ................ భూములకు.

NOT TO BE REPUBLISHED ©KTBS

V. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. పచ్చ సంక్రాంతి అంటే ఏమిటి?
2. లచ్చి సంక్రాంతి అంటే ఏమిటి?
3. స్తంభాలను వేటితో అలంకరించారు?
4. ఏ ఆకులతో దళ్ళు అల్లుతారు?
5. అపరంజి అంటే ఏమిటి?

VI. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

1. సంక్రాంతి పండుగ గురించి సంక్షిప్తంగా రాయండి.
2. మీకు ఇష్టమైన పండుగ విశేషాలను మీ మాటలలో తెలియజేయండి.

* విద్యార్థులకు సూచనలు :

తెలుగువారు జరుపుకొనే కొన్ని పండుగల పేర్లను ఒక పట్టిక రూపంలో రాయండి.

# 10. దానగుణం

P1N8W7

- బమ్మెర పోతన

కవి పరిచయం :

శ్రీనాథుని సమకాలీకులలో అగ్రగణ్యుడైన మహాకవి, మహాభక్తుడు, సహజ కవి బమ్మెర పోతన. ఈయన రచించిన భాగవతం ఆంధ్ర సరస్వతికి శిరోభూషణం. సహజపాండిత్య బిరుదాంకితుడైన పోతన తాను రచించిన భాగవతాన్ని నరాంకితం చేయకుండా రామాంకితం చేసి, జన్మ రాహిత్యాన్ని పొందాడు. పోతన భాగవతం అంటే అది ఒక భక్తి రస ప్రవాహం. ఈయన భాగవతాన్నే కాకుండా, వీరభద్ర విజయం, భోగినీ దండకం, నారాయణ శతకం అనే మూడు కృతుల్ని రాసినట్లు చెపుతారు.

ప్రస్తుత పాఠ్యభాగం పోతన భాగవతంలోని నవమ స్కంధం నుంచి తీసుకోబడింది.

@KTBS NOT TO BE REPUBLISHED

సీ. రజవంశోత్తమ! రంతిదేవుని కీర్తి యెల్లన్ జెప్పంగంబడు నిందు నందు
నా రాజు దన సంచితార్థంబు లన్నియు నెడపక దీనులకిచ్చి యిచ్చి
సకుటుంబుండై ధైర్య సంయుతుండై పేదయై కూడు నీరు లే కథమవృత్తి
నెందేని నలువదియెనిమిది దివసముల్ చరియింప నొకదివసంబు రేపు

ఆ. నెయ్యి పాయసంబు నీళ్ళును గలిగిన
బహు కుటుంబభార భయముతోడ
నలసి నీరువట్టు నాంకలియును మిక్కి
లొదవంజూచి కుడువ నుత్సహించె.

వ. అయ్యవసరంబున.

సీ. అతిథి భూసురుండొక్కండాహార మడిగినన్ గడపక ప్రియముతోంగారవించి
హరి సమర్పణ మంచు నన్నంబులో సగమిచ్చిన భుజియించి యేగె నాతం
డంతలో నొకశూద్రుండశనార్థియై వచ్చి పొడసూప లేదనంబోక తనకు
నున్న యన్నములోన నొకభాగ మిచ్చిన సంతష్టుండై వాండు సనిన వెనుక

ఆ. కుక్క గమియుందాను నొక్కండేతేర నా
యన్న శేషమిచ్చి సన్నయమున
వాని మ్రొక్కి పంప వరుసతోంజండాలుం
డొక్కండరుగుదెంచి చక్క నిలిచి.



© KTBS Not to be republished

క. హీనుండం జండాలుండను
మానవకులనాథ! దప్పి మానదు నవలం
బోనేర నీకుం జిక్కిన
పానీయము నాకుంబోసి ప్రతింకింపంగదే.

వ. అనిన వాని దీనాలాపంబులకుం గరుణించి, రాజిట్లనియె.

ఉ. అన్నము లేదు కొద్ది మధురాంబువు మాత్రము ద్రావ వన్న రా
వన్న! శరీర ధారులకు నాపద వచ్చిన వారి యాపదల్
గ్రన్ననందాల్చి వారికి సుఖంబులు సేయుటకంటె నొండు మే
లున్నదె నాకు దిక్కు పురుషోత్తము డొక్కడ సుమ్ము పుల్కసా

వ. అని పలికి.

మ. బలవంతంబగు నీరువట్టున నిజప్రాణాంతమై యున్నచో
నలయం డేమియు వీని హృజ్జ్వరము నాయాసంబు ఖేదంబు నా
జలదానంబున నేండు మాను ననుచున్ సర్వేశ్వరాధీనుండై
జలముల్ వోసెను రంతిదేవుడు దయం జండాల పాత్రంబునన్.

వ. తదనంతరంబున, బ్రహ్మాది దేవతలు సంతోషించి, రంతిదేవునికి మేలు సేయందలంచి, నిజాకారంబులతో ముందట నిలువంబడి, యా రాజు ధైర్య పరీక్షార్థంబు దమ చేసిన వృషలాది రూపంబులగు విష్ణుమాయ నెఱింగించిన, నా నరేంద్రుడందఱికి నమస్కరించి.

క. వారల నేమియు నడుగక
నారాయణభక్తి తన మనంబున వెలుంగన్
ధీరుండాతండు మాయా
పారజ్ఞుం డగుచుం బరమపదముం బొందెన్.

క. ఆ రాజర్షిని గొలిచిన
వారలెల్లన్ దదీయ యోగవైభవమున శ్రీ
నారాయణ చింతనులై
చేరిరి యోగీశులగుచు సిద్ధపదంబున్.

©NCTB NOT TO BE REPUBLISHED

భావాలు :

1. ఓ రాజశ్రేష్ఠుడా! రంతిదేవుని కీర్తి ఏమని చెప్పగలను? బాగా విను. ఆ రాజు సంపాదించిన సంపదలన్నింటినీ ఎడతెగకుండా దీనులకిచ్చి పేదవాడయ్యాడు. నలభై ఎనిమిది రోజులు అన్నం, నీళ్ళు లేకుండా కుటుంబంతో సహా పస్తులు ఉండాల్సి వచ్చినా గుండె దిటవును కోల్పోలేదు. ఒకరోజు ఉదయం అతనికి నెయ్యి, పాయసం, నీళ్ళు అనుకోకుండా లభించాయి. కుటుంబ భారం ఒక వైపు, దప్పిక, ఆకలి మరో పక్క కుంగదియ్యగా, అతను దొరకిన ఆహారాన్ని తినడానికి తొందరపడ్డాడు.

2. ఆ సమయంలో.......

3. అతిథిగా ఒక బ్రాహ్మణుడు ఆహారం పెట్టమని రంతిదేవుడిని అడిగాడు. రంతిదేవుడు కూడా లేదనకుండా అతన్ని ప్రేమతో గౌరవించి విష్ణువుకు సమర్పించినట్లుగా ఆ ఆహారంలో సగభాగాన్ని అతనికి ఇచ్చాడు. అతను కడుపునిండా తిని వెళ్ళిపోయాడు. అంతలో ఒక శూద్రుడు వచ్చి అన్నం కావాలని ప్రార్థించాడు. రంతిదేవుడు లేదనకుండా మిగిలిన అన్నంలో ఒక భాగాన్ని అతనికి ఇచ్చాడు. వాడు తృప్తిగా తిని వెళ్ళీ వెళ్ళగానే కుక్కలగుంపుతో మరొకడు వచ్చి అన్నం పెట్టమని అడిగాడు. వాడికి మిగిలిన భాగాన్ని ఇచ్చి, మంచిమాటలు చెప్పి, నమస్కరించి అతణ్ణి పంపాడు. తర్వాత వెంటనే ఒక చండాలుడు వచ్చి రంతిదేవుని ఎదుట నిలబడ్డాడు.

4. ‘‘ఓ రాజా! నేను దిక్కుమాలిన వాణ్ణి. పైగా చండాలుణ్ణి. ఎంత తాగినా దప్పిక తీరడంలేదు. అడుగు ముందుకు వేయలేను. నీ దగ్గర ఉన్న నీటితో నా గొంతును తడిపి, నా ప్రాణాలను నిలబెట్టు’’ అని అడిగాడు.

5. వాడి జాలి మాటలకు దయతలచి రంతిదేవుడు ఇలా అన్నాడు.

© KTBS NOT TO BE REPUBLISHED

6. ఓ అన్నా! నీకు పెట్టడానికి అన్నం లేదుగాని, తియ్యటి నీళ్ళున్నాయి. నా దగ్గరకు రా, వచ్చి నీదప్పిక తీరేటట్లుగా ఈ నీటిని తాగు. తనతోపాటు శరీరం ధరించిన సాటిమానవులకు ఆపదలు కలిగితే వెంటనే వారి కష్టాలను పోగొట్టి వారిని ఆదుకోవడమే సరైన మానవుడి కర్తవ్యం. ఇంతకు మించిన పరమార్థం వేరే ఉంటుందా? ఆ పురుషోత్తముడు ఒక్కడే నాకు దిక్కు.

7. అని చెప్పి,

8. అధికమైన దప్పికతో తన ప్రాణాలు పోయేటట్లు ఉన్నా, ఏ మాత్రం లెక్కచేయకుండా ఉన్న నీళ్ళను మొత్తం ఛండాలునకు ఇచ్చేశాడు. నేను చేసిన ఈ జలదానంవల్ల ఇతని హృదయబాధ, ఆయుష్షు, దుఃఖం తొలగితే నాకంతే చాలు. అంతా ఈశ్వరేచ్ఛ అనుకుంటూ రంతిదేవుడు చండాలుని పాత్రలో తన దగ్గర ఉన్న నీటిని మొత్తం  పోశాడు.

9. తర్వాత బ్రహ్మ మొదలైన దేవతలు సంతోషించి రంతిదేవునికి మేలుచేయాలనుకుని తమ సహజమైన రూపాలతో అతని ముందు నిలబడ్డారు. ఆ రాజు గుండె దిటవును పరీక్షించడం కోసం బ్రాహ్మణుడు, శూద్రుడు, చండాలుడు మొదలైన రూపాలన్నీ తాము కల్పించినవేనని చెప్పారు. ఇదంతా విష్ణు మాయ అని పలికారు. అది విని రంతిదేవుడు వినయంతో అందరికీ నమస్కరించాడు.

10. ధీరుడైన రంతిదేవుడు వారిని ఏదీ యాచించలేదు. అతని మనస్సులో విష్ణుభక్తి నిండిపోయింది. మాయా ప్రభావం ఎరిగినవాడైన అతను పరమపదాన్ని పొందాడు.

11. ఆ రాజర్షిని సేవించిన వాళ్ళందరూ అతని యోగ మహిమవల్ల విష్ణు భక్తి కలవారై పరమయోగులుగా మారి, సిద్ధపదాన్ని చేరుకున్నారు.

© KTBS NOT TO BE REPUBLISHED

కొత్త పదాలు.

| | | | |
|---|---|---|---|
| సంచితార్థం | ఎడపక | దివసము | చరియింప |
| అయ్యవసరం | గడపక | కుడువు | అశనార్థి |
| పొడసూపు | గమియు | సన్నయంబు | అరుగుదెంచు |
| మధురాంబువు | పుల్కసా | హృజ్జ్వరము | సిద్ధపదంబు |

వీటికి అర్థాలు తెలుసుకోండి.

సంచితార్థం =తానే స్వయంగా సంపాదించిన సంపద; ఎడపక =ఎడతెగకుండా; దివసము =రోజు; చరియింప =గడిచిపోవు; అయ్యవసరంబున =ఆ సమయంలో; గడపక =వెంటనే; కుడువు =తిను,తాగు; రేపు =పగటిపూట; అధమవృత్తి = దరిద్రం; భూసురుడు =బ్రాహ్మణుడు; అశనార్థి =ఆశతో కోరడం; పొడసూపు =ఇవ్వడానికి లేదనకుండా; చను =వెళ్ళు; సన్న యంబు =అనునయంగా; అరుగుదెంచు =వచ్చు; మధురాంబువు = తియ్యటి నీళ్ళు; పుల్కసా = చండాలుడు; పారజ్ఞుండు =శాస్త్రాలు తెలిసినవాడు; హృజ్జ్వరము = హృదయబాధ; సిద్ధపదంబు =యోగమార్గం.

©KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

I. కింది మాటలకు వ్యతిరేక పదాలు రాయండి.

1. పేద ×
2. దయ ×
3. ముందు ×
4. సహజం ×

II. కింది వాక్యాలను ఎవరు ఎవరితో అన్నారో తెలియజేయండి.

1. నీకుంజిక్కినపానీయము నాకుం బోసి ప్రతింకింపంగదే.
2. వారికి సుఖంబులు సేయుటకంటె నొండు మేలున్నదె.
3. మాయాపారజ్ఞుం డగుచుం బరమపదముం బొందెన్.

III. కింది పద్య పాదాలను పూరించండి.

1 నెయ్యి పాయసంబు నీళ్ళను గలిగిన

.......................................................

నలసి నీరువట్టు నాంకలియును మిక్కి

.......................................................

2. ఆ రాజర్షిని గొలిచిన

.......................................................

నారాయణ చింతనులై

.......................................................

@KTBS NOT TO BE REPUBLISHED

IV. కింది పదాలను కలిపి రాయండి.

1. దీన + ఆలాపంబు -
2. రాజు + ఇట్లనియె -
3. మధుర + అంబువు -
4. సర్వ + ఈశ్వర + ఆధీనుడు -
5. పరీక్ష + అర్థంబు -

V. కింది పదాలను విడదీసి రాయండి.

1. రాజర్షి -
2. రాజవంశోత్తమ -
3. పురుషోత్తమ -
4. సర్వేశ్వరుడు -
5. ప్రాణాంతం -

VI. కింది సమాసాలను తెలుసుకోండి.

1. రంతిదేవుడు - రంతిదేవుడు అనబడే రాజు - దీనిని సంభావన పూర్వపదకర్మధారయ సమాసం అంటారు.
2. నలబదియెనిమిది రాజలు - నలభైఎనిమిది రోజులు - దీనిని ద్విగు సమాసం అంటారు.

VII. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. రంతి దేవుడు ఎందుకు పేదవాడయ్యాడు?
2. రంతి దేవునికి అనుకోకుండా ఏమేమి లభించాయి?
3. రంతి దేవుడు తన ఆహారాన్ని సగం ఎవరికి ఇచ్చాడు?
4. కుక్కలగుంపుతో వచ్చింది ఎవరు?
5. ఛండాలుడు రంతిదేవుణ్ణి ఏం అడిగాడు?
6. పరమయోగులుగా ఎవరు మారారు?

VIII. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

1. బ్రహ్మాది దేవతలు రంతిదేవుని ముందు ఎందుకు నిలబడ్డారు?
2. రంతిదేవుని దానగుణాల గురించి రాయండి.

NOT TO BE REPUBLISHED @KTBS

# 6. భక్త మార్కండేయ

Z2P4F7

విషయ పరిచయం :

'దైవ భక్తి ఉన్నవారికి దైవమెప్పుడూ తోడు ఉండి, రక్షిస్తుంది' అనే సత్యానికి నిదర్శనం ఈ భక్తి కథ.

'పూర్వం మృకండుడు' అనే మహర్షి విరాగియై అడవిలో తన భార్య మరుద్వతితో జీవనం సాగిస్తూ ఉండేవాడు. దీనికి కారణం చాలా కాలంగా వాళ్ళకు సంతానం లేకపోవడమే. సంతానం కోసం ఆయన లయకారుడైన పరమేశ్వరుణ్ణి గురించి కఠోరమైన తపస్సు మొదలుపెట్టాడు. ఇలా ఎన్నో ఏండ్లు తపస్సు చేశాడు. ఆయన భక్తికి మెచ్చిన మహేశ్వరుడు ఒకరోజు ప్రత్యక్షమయ్యాడు. 'మృకండా! నీభక్తికి మెచ్చాను, ఏం వరం కావాలో కోరుకో!' అన్నాడు. ఆ త్రినేత్రుణ్ణి దర్శించిన మృకండుడి ఆనందానికి అవధులు లేవు. శివుణ్ణి మనసారా స్తుతించి, 'మహదేవా! నాకు సంతానం లేదు. ఒక పుత్రుణ్ణి ప్రసాదించి నన్ను పున్నామనరకం నుండి తప్పించు దేవా' అని వేడుకున్నాడు. అందుకు జటాధరుడు 'నీకు గుణవంతుడు, మేధావంతుడు, సన్మార్గుడైన అల్పాయుష్షు కలిగిన పుత్రుడు కావాలా? లేదా మందబుద్ధి, దుర్మార్గుడు, దీర్ఘాయుష్షు ఉండే పుత్రుడు కావాలా?' అని అడిగాడు.

అందుకు మృకండుడు ఏమాత్రం సంకోచించకుండా స్వామీ! అల్పాయుష్కుడైనా ఫరవాలేదు, గుణవంతుడైన కుమారుణ్ణే ప్రసాదించు!' అని వేడుకున్నాడు. భక్తలోలుడైన నందీశుడు అతని కోరిక మన్నించి, 'తథాస్తు' అని దీవించాడు.

తర్వాత కొంతకాలానికి మృకండుని భార్య గర్భవతి అయ్యింది. ఒక సుముహూర్తాన మగ బిడ్డను ప్రసవించింది. ఆ శిశువును చూసి తల్లిదండ్రులు ఎంతో మురిసిపోయారు. ఆ బిడ్డకు మార్కండేయ అని నామకరణం చేశారు. మార్కండేయుడు దినదిన ప్రవర్ధమానుడయ్యాడు. అతనికి అయిదో యేట అక్షరాభ్యాసం చేయించారు. బాల్యంలోనే మార్కండేయుడు వేదశాస్త్రాలలో ఆరితేరాడు. తన విద్యాబుద్ధులతో గురువుల్ని, తోటి విద్యార్థుల్ని, మిత్రుల్ని ఎంతో సంతోషపెట్టేవాడు.

మార్కండేయునికి పన్నెండో యేడు వచ్చేటప్పటికి తల్లిదండ్రులు ఉపనయనం చేసారు. వటుడు గాయత్రీ మంత్రోపదేశం పొందాడు. ప్రతిరోజూ మార్కండేయుడు భక్తితో, నిష్ఠతో సంధ్యావందనం చేస్తూ అందరికీ ప్రీతిపాత్రుడయ్యాడు.

© KTBS NOT TO BE REPUBLISHED

మార్కండేయునికి వయస్సు పెరిగే కొద్దీ అతని అల్పాయుష్షు తరిగిపోతోందని తల్లిదండ్రులు కుమిలిపోతూ ఉన్నారు. కాని ఆ విషయం మార్కండేయునికి తెలియకుండా జాగ్రత్తపడేవారు.

మార్కండేయునికి పదహారో యేడు దగ్గరపడసాగింది. అతని తల్లిదండ్రులు తమ దుఃఖాన్ని ఆపుకోలేక ఒకరోజు కుమారుడి ముందు బావురుమన్నారు. వాళ్ళ ఆవేదన అర్థం కాని మార్కండేయుడు "మీ దుఃఖానికి కారణం ఏమిటి" అని అడిగాడు. 'నాయనా! మార్కండేయా! నీవు పరమేశ్వరుడి వరప్రసాదివి. కానీ ఆ శివుడు నీకిచ్చిన ఆయుష్షు పదహారేళ్ళే. నీవు లేకుండా మేమెలా జీవించగలం తండ్రీ!' అని బావురుమన్నారు.

'మరణం అంటే అంత భయమెందుకు తండ్రీ! పుట్టిన ప్రతి జీవి మరణించక తప్పదు కదా! నేను అల్పాయుష్కుణ్ణేకావచ్చు, ఫరవాలేదు, కాని తల్లిదండ్రుల దుఃఖాన్ని తీర్చడం ఒక బిడ్డగా నా కర్తవ్యం. అందువల్ల నాకు అల్పాయుష్షు ఇచ్చిన ఆ పరమేశ్వరుణ్ణే శరణుకోరుతాను. నా తపస్సు ఫలించాలని నన్ను దీవించండి'! అని వేడుకొన్నాడు మార్కండేయుడు. తమ కుమారుడి తపస్సు ఫలించాలని వాళ్ళిద్దరూ మనసారా దీవించి పంపారు.

మార్కండేయుడు అరణ్యం చేరుకున్నాడు. అక్కడున్న చెట్ల బెరడును వస్త్రాలుగా ధరించాడు. శివుడి గురించి తపస్సు మొదలుపెట్టాడు. ఆకలి దప్పులు, నిద్రాహారాలు, రాత్రింబవళ్లని తేడా లేకుండా కఠోర దీక్షలో మునిగిపోయాడు. ఇలా రోజులు, వారాలు, నెలలు పరుగులు తీసి మార్కండేయుడికి పదహారో యేడు నిండే రోజు రానే వచ్చింది. మార్కండేయుడి ఆయుః ప్రమాణం ముగియడంతో అతని ప్రాణాలు తెమ్మని తన భటులను పంపాడు యమధర్మరాజు. అయితే ఘోర తపస్సులో లీనమైఉన్న మార్కండేయుణ్ణి యమభటులు తాకలేకపోయారు. వాళ్ళకు ఏం చేయాలో దిక్కుతోచక వెనుదిరిగి, విషయాన్ని యమధర్మరాజుకు విన్నవించారు. యమధర్మరాజు కోపోద్రిక్తుడై తన కాలపాశాన్ని తీసుకుని, మహిషవాహనమెక్కి తానే స్వయంగా మార్కండేయుడి దీక్షా శిబిరానికి వచ్చాడు.

అ సమయంలో బయటి ప్రపంచాన్ని మరచి, శివలింగాన్ని హత్తుకుని పరమేశ్వరుని ధ్యానంలో లీనమైఉన్నాడు మార్కండేయుడు. మృత్యుదేవతగా తన కర్తవ్యాన్ని గడువు ప్రకారం నిర్వర్తించాలి కదా! ఈ బాలుడు పదహారు సంవత్సరాలకంటే ఒక్క క్షణం కూడా బతకడానికి వీల్లేదు. సాధారణంగా

©KTBS NOT TO BE REPUBLISHED

మృత్యుదేవత ఏ జీవి కంటబడకుండా తనపని తాను చేసుకుపోతుంది. అయితే మార్కండేయుడి తేజస్సు ముందు మృత్యుదేవత రూపం కనబడకుండా ఉండలేకపోయింది.



యమధర్మరాజు మృత్యుపాశాన్ని మార్కండేయుని పైకి విసిరాడు. ఆ కాలపాశం మార్కండేయునితో పాటు అతను పట్టుకొని ఉన్న శివలింగానికి కూడా ఉచ్చుబిగుసుకుంది. మార్కండేయుని నోటి వెంట శివనామస్మరణ ఏకధాటిగా వినబడుతోంది. యముడు కాలపాశాన్ని బలంగా లాగాడు. అలా లాగడంవల్ల మార్కండేయునితోసహా శివలింగం కూడా కదిలింది. పరమేశ్వరుడి రూపమైన శివలింగం కదలటమేమిటి? అంతే! శివలింగం రెండుగా చీలిపోయింది. అందులోనుంచి తేజోవంతుడైన త్రిశూలధారి ప్రత్యక్షమయ్యాడు. యముడికి ఏం జరుగుతుందో తెలిసేలోపే అతణ్ణి హతమార్చాడు పరమేశ్వరుడు. మార్కండేయుణ్ణి మృత్యువునుంచి రక్షించాడు. ఇదంతా రెప్పపాటులో జరిగిపోయింది.

దీనిని గమనిస్తున్న దేవగణం యమధర్మాజును బతికించి కాలచక్రం సజావుగా నడవడానికి వీలుకలిగించమని రుద్రదేవుణ్ణి వేడుకొన్నారు. భక్తవత్సలుడైన త్రినేత్రుడు కరుణించి యముణ్ణి బతికించాడు. తన తప్పిదాన్ని మన్నించమని శివుణ్ణి స్తుతించాడు యమధర్మరాజు.

మార్కండేయుని దీక్షా భక్తికి మెచ్చిన నీలకంఠుడు 'నీ కోరికలన్నీ నెరవేరుగాక! మృత్యువు నీ దరిచేరకుండుగాక... చిరంజీవియై వర్ధిల్లు' అని దీవించాడు. మార్కండేయుడు పరమేశ్వరుణ్ణి శతవిధాల స్తుతించాడు. ఆనాటినుంచి శివుడు మృత్యుంజయుడిగాను, కాలకాలుడిగాను పిలువబడ్డాడు. మార్కండేయుడు చిరంజీవిగా అందరి మన్ననలను అందుకుని కలకాలం వర్ధిల్లాడు.

@KTBS NOT TO BE REPUBLISHED

కొత్త పదాలు :

| | | | |
|---|---|---|---|
| విరాగి | లయకారుడు | కఠోరం | అవధులు |
| అల్పాయుష్షు | తేజం | ఉపనయనం | రోధించు |
| ఉగ్రుడు | తపోనిష్ఠ | కాలపాశం | మహిషి |
| గోచరించు | దీక్షాభక్తి | వర్ధిల్లు | దేవగణం |

వీటికి అర్థాలు తెలుసుకోండి.

కఠోరం = నియమబద్ధమైన; అవధులు = ఎల్లలు, హద్దులు; అల్పాయుష్షు=తక్కువ జీవిత కాలం; ఉపనయనం=జంధ్యం; రోధించు=ఏడ్చు; మహిషి=దున్నపోతు; తపోనిష్ఠుడు=తపస్సులో లీనమైనవాడు; గోచరించు = కనిపించు; వర్ధిల్లు = జీవించు; దేవగణం = ముక్కోటి దేవతలు; తేజం = కాంతి; ఆరితేరు= నిపుణుడగుట; మన్ననలు= దీవెనలు.

## అభ్యాసాలు

I. కింది మాటలకు వ్యతిరేక పదాలు రాయండి.

1. కఠోరం × సున్నితం
2. ప్రత్యక్షం ×
3. ప్రయత్నం ×
4. అజాగ్రత్త ×
5. అల్పాయుష్షు ×

II. కింది ప్రకృతి వికృతులను తెలుసుకోండి.

1. విద్య - విద్దె
2. ఋషి - రుసి
3. భక్తి - బత్తి

III. కింది ఖాళీలను నింపండి.

1. బాల్యంలోనే మార్కండేయుడు ............... ఆరితేరాడు.
2. మార్కండేయుణ్ణి .................. నుంచి రక్షించాడు.
3. మార్కండేయుడి నోటి వెంట ................ ఏకధాటిగా వినబడుతోంది.
4. యముడు ..................... బలంగా లాగాడు.
5. నీవు పరమేశ్వరుడి .....................
6. మార్కండేయుడు పరమేశ్వరుణ్ణి .......................... స్తుతించాడు.

@KTBS NOT TO BE REPUBLISHED

IV. కింది పదాలను కలిపి రాయండి.

1. అక్షర + అభ్యాసం =

2. వాహనం + ఎక్కి =

V. కింది పదాలను విడదీసి రాయండి.

1. అల్పాయుష్షు =

2. కదలటమేమిటి =

3. నందీశుడు =

4. పరమేశ్వరుడు =

VI. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యాలలో జవాబులు రాయండి.

1. మార్కండేయుని తల్లిదండ్రులెవరు?

2. మార్కండేయునికి ఎన్నో యేట అక్షరాభ్యాసం జరిగింది?

3. యమధర్మరాజు మృత్యుపాశాన్ని ఎవరిపైకి విసిరాడు?

VII. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యంలో జవాబులు రాయండి.

1. మార్కండేయుడు మృత్యువును ఎలా జయించాడు?

2. దేవగణం శివుణ్ణి ఏమని ప్రార్థించారు?

3. శివుడు యమధర్మరాజును ఎందుకు చంపాడు?

4. ఈ పాఠంలో శివునికి గల అనేక పేర్లను వెతికి రాయండి.

NOT TO BE REPUBLISHED ©KTBS

# 7. దురాశ

-చిన్నయసూరి

(పరవస్తు చిన్నయసూరిగారి 'నీతిచంద్రిక'లోని కథను వ్యావహారిక భాషలోకి మార్చి, ఈ పాఠాన్ని రాయడం జరిగింది).

కళ్యాణకటకమనే పట్టణంలో ఒక వేటగాడు ఉన్నాడు. అతని పేరు భైరవుడు. అతను ఒకరోజు వేటకోసం అడవికి బయలుదేరాడు. తనతోపాటు వల, ఉరులు, ధనుర్బాణాలు, చిక్కం మొదలైన సాధనాలను తీసుకువెళ్ళాడు. అడవిలో ఒకచోట అందమైన జింకను చూశాడు. దానిని వేటాడడానికి మచ్చుపెట్టి, చెట్టు మాటున నక్కి చూస్తున్నాడు. కొంతసేపటికి అక్కడికి జింక వచ్చింది. వేటగాడు దానిని చూసి సంతోషించి, విల్లును ఎక్కుపెట్టి బాణంతో గురిచూసి, కొట్టాడు. అది గిలగిలా తన్నుకుని చచ్చిపోయింది. అతను జింకను భుజాన వేసుకుని బయలుదేరాడు.

భైరవునికి దారిలో నడచివచ్చే కొండలా, ఒక బలిసిన సూకరం ఎదురుపడింది. ఆహా! ఏమి నాభాగ్యం. మరొక మంచి ఆహారం దొరికింది. లేచిన వేళావిశేషం ఇదేనేమో అని సంతోషించాడు. భుజాన ఉన్న లేడిని కింద పెట్టి, వింటినారిని సారించి గురిచూసి, బాణంతో ఆ వరాహాన్ని కొట్టాడు. ఆ దెబ్బకు వరాహం తాళలేక అరుస్తూ వేగంగా ముందుకు దుమికి భైరవుని గుండెల పైన కోరలతో పొడిచి, గాయపరచింది. వేటగాడు ఆ దెబ్బకు తట్టుకోలేక బాధపడుతూ మొదలునరికిన చెట్టులా నేలకూలి మరణించాడు. కొంతసేపటికి ఆ పందికూడా చనిపోయింది. వేటగాడికీ పందికీ మధ్య జరిగిన కుమ్ములాటలో పంది కాళ్ళకిందపడి ఒక పాము కూడా చనిపోయింది. ఈ విధంగా అక్కడ లేడి, వేటగాడు, పంది, పాము మరణించి పడిఉన్నాయి.

ఆ అడవిలోనే దీర్ఘరావమనే పేరుగల జిత్తులమారి నక్క ఉంది. అది అన్నీ తనకే కావాలనే పేరాశ కలది. అది చిన్న జంతువు. అందువల్ల దానికి వేటాడే సామర్థ్యం లేదు. ఏ సింహమో, పులో వేటాడి తినగా మిగిలిన మాంసాన్ని సేకరిస్తూ ఉంటుంది.

NOT TO BE REPUBLISHED @KTBS



అటువంటి దురాశ గలిగిన ఆ నక్క ఆ దారిలోనే వచ్చింది. అది అక్కడ పడిఉన్న లేడి, వేటగాడు, పంది, పాముల మృతకళేబరాలను చూసి, ఎంతో ఆనందించింది. దాని సంతోషం హద్దులు దాటింది. పుష్కలంగా ఆహారం లభించినందుకు సంతోషంతో గంతులేసింది. నాకు మూడు నెలలకు సరిపడే గ్రాసం దొరికింది. వేటగాడి మాంసంతో ఒక మాసం, హరిణం, వరాహాల మాంసంతో రెండు మాసాలు గడపవచ్చు అని ఆ నక్క అనుకుంది. ఒకరోజుకు పాము చాలు. ముందుగా నా ఆకలిని ఈ వింటి నారి నరంతో తీర్చుకుంటాను అని అత్యాశకలిగిన ఆ నక్క అనుకుంది.

అలా అనుకున్న ఆ నక్క వెంటనే విల్లుకు బిగించి కట్టిన నారిని ఒక వైపు కొరికింది. అంతే! ఇక ఏముంది? వంగి ఉన్న వింటి బద్ద నక్క రొమ్ములో గుచ్చుకుంది. వెంటనే నక్క తట్టుకోలేక బాధతో రోదిస్తూ, విలవిల తన్ను కుంటూ అక్కడే కిందపడి మరణించింది.

©KTBS NOT TO BE REPUBLISHED

పుష్కలంగా ఆహారం దొరికినా, తినకుండా దురాశపడడంవల్ల నక్క తన చావుకు తనే కారణమైంది. దురాశ మరణానికి కూడా దారితీస్తుంది కదా! కాబట్టి దొరికిన దానితో తృప్తిపడి, దురాశకు లోనవకుండా ఉండడమే ఉత్తముల లక్షణం. తృప్తి పొందనివాడు సప్త ద్వీపాలలో కూడా రాణించలేడు. అందుకే దురాశ దుఃఖానికి చేటు అని అంటారు.

కొత్త పదాలు :

| | | | |
|---|---|---|---|
| మచ్చు | సూకరం | చిక్కం | వరాహం |
| పుష్కలం | హరిణం | గ్రాసం | అత్యాశ |
| ఉరులు | ద్వీపం | వింటినారి | కళేబరం |

వీటికి అర్థాలు తెలుసుకోండి.

మచ్చు = వలకు దగ్గరగా పెట్టే ఆహారం, ఎర; సూకరం =పంది; చిక్కం = సంచిలాంటిది; వరాహం = పంది; పుష్కలం = సమృద్ధి; హరిణం = జింక, లేడి; గ్రాసం = ఆహారం, తిండి; అత్యాశ = ఎక్కువ ఆశ, దురాశ, పేరాశ; ఉరులు = ఉచ్చులు.

©KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

I. కింది ఖాళీలను నింపండి.

1. భైరవుడు ...................... అడవికి బయలుదేరాడు.
2. మొదలు నరికిన ................... నేలగూలి మరణించాడు.
3. ఆ అడవిలో ....................... అనే పేరుగుల నక్క ఉంది.
4. నాకు మూడు నెలలకు సరిపడే ................... లభించింది.
5. దురాశ దుఃఖానికి ........................

II. కింది వాటిని జతచేయండి.

1. దాని సంతోషం (అ) దారి తీస్తుంది కదా!
2. అతని పేరు (ఆ) అందమైన జింకను చూశాడు
3. దురాశ మరణానికి కూడా (ఇ) హద్దులు దాటింది
4. అది గిలగిలా తన్నుకుని (ఈ) భైరవుడు
5. అడవిలో ఒకచోట (ఉ) చచ్చిపోయింది

@KTBS NOT TO BE REPUBLISHED

III. కింది మాటలకు వ్యతిరేక పదాలు రాయండి.

1. నిరాశ × ......................
2. అసంతృప్తి × ......................
3. దుఃఖం × ......................
4. నిర్జీవం × ......................

IV. కింది మాటలకు 'అ'ను కలుపుకొని వ్యతిరేక పదాలు రాయండి.

1. ధైర్యం × ......................
2. ప్రధానం × ......................
3. ధర్మం × ......................
4. సత్యం × ......................
5. సాధ్యం × ......................

V. కింది పదాలను విడదీసి రాయండి.

1. కటకమనే -
2. అత్యాశ -

VI. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. వేటగాడి పేరేమిటి?
2. వేటగాడు ఏ పట్టణంలో ఉండేవాడు?
3. వేటగాడు లేడిని ఎలా వేటాడాడు?
4. భైరవుడికి దారిలో ఏం ఎదురుపడింది?
5. నక్క పేరేమిటి?

VII. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

1. వేటగాడు వేటకు తనతో వేటిని తీసుకెళ్ళాడు?
2. పందిని చూసి వేటగాడు ఏమనుకున్నాడు?
3. అడవిపంది ఏం చేసింది?
4. ఎదురుపడిన ఆహారం చూసి నక్క ఏమనుకుంది?
5. నక్క ఎలా మరణించింది?
6. ఈ కథను బట్టి మీరు గ్రహించిన నీతి ఏమిటి?

© KTBS NOT TO BE REPUBLISHED

# 8. గణతంత్ర దినోత్సవం

X4C2E4

గణతంత్ర దినోత్సవం గురించి విద్యార్థులకు తెలియజేయడం, విద్యార్థులకు బాధ్యతలు అప్పగించి స్వయంగా నిర్వహింపజేయడం. ఈ పాఠం ప్రముఖ ఉద్దేశం.

ప్రియ, అమీర్ 6వ తరగతి విద్యార్థులు.

నిఖిల్, పీటర్ 7వ తరగతి విద్యార్థులు.

(ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఆవరణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేశారు.)

©KTBS
Not to be republished



ప్రధానోపాధ్యాయులు : పిల్లలూ! ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీన మనం గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటాం. అలాగే ఈ సంవత్సరం కూడా మనం బాగా జరుపుకోవాలి, సరేనా!

పిల్లలు : అలాగే జరుపుకుందాం సార్!

ప్రధానోపాధ్యాయులు : ఈయేడు గణతంత్ర దినోత్సవాన్ని పిల్లలతోనే జరిపించాలని మన ఉపాధ్యాయులందరూ నిర్ణయించారు. ఈ విషయంలో మీకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. ఎలా జరుపుతారో చెప్పండి చూద్దాం!

పిల్లలు : ప్రతి సంవత్సరం జరిపినట్లే కదా సార్!

ప్రధానోపాధ్యాయులు : అవును, కాని ఈయేడు ఎవరెవరు ఏయే పనులు చేస్తారు? ఏయే కార్యక్రమాలు ఉంటాయి? ముఖ్య అతిథి ఎవరు? అని ముందుగా ఒక ప్రణాళికను రూపొందించుకోవాలి కదా?

నిఖిల్ : అయితే మేమందరం కలిసి మాట్లాడుకుంటాం సార్!

ప్రధానోపాధ్యాయులు : మంచిది. మీలో బాగా పనిచేసే వాళ్ళని ఎంచుకొని, ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకోండి. ఎవరెవరు ఏఏ పనులుచేయాలో వారికి కేటాయించండి.

పిల్లలు : అలాగే సార్!

( విద్యార్థులంతా కలిసి మాట్లాడుకుని పదిమందితో ఒక సంఘం ఏర్పాటు చేసుకున్నారు. నిఖిల్‌ను నాయకునిగా ఎన్నుకొన్నారు.)

అమీర్ : నాకో సందేహం సార్!

ప్రధానోపాధ్యాయులు : ఏమిటి అమీర్?

అమీర్ : ఆగస్టు 15న మనం స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నాం. మరి గణతంత్ర దినోత్సవం ఎందుకు జరుపుకోవాలి సార్?

@KTBS NOT TO BE REPUBLISHED

ప్రధానోపాధ్యాయులు : మంచి ప్రశ్న వేశావు. పిల్లలూ! మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనల్ని మనం పరిపాలించుకోవడానికి ఒక విధానమంటూ అప్పటికి లేదు. పరిపాలన ఎలా ఉండాలి? మన న్యాయవ్యవస్థ ఎలా ఉండాలి? ఎన్నికలు ఎలా జరుపుకోవాలి? మొదలైన విషయాలను తెలిపే విధానాన్ని 'రాజ్యాంగం' అంటారు. ఆ రాజ్యాంగాన్ని తయారుచేసుకొని, దాని ప్రకారం 1950 జనవరి 26వ తేదీన మనం పరిపాలన మొదలుపెట్టాం. ఆ రోజునే మనం గణతంత్ర దినోత్సవంగా జరుపుకొంటాం. దీనినే ఇంగ్లీషులో 'రిపబ్లిక్ డే' అని అంటారు. అందువల్ల ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.

ప్రియ : జనవరి 26వ తేదీనే ఎందుకు ఎన్నుకున్నారు సార్?

ప్రధానోపాధ్యాయులు : దీనికి కారణం ఉంది. 1926 సంవత్సరం జనవరి 26న నెహ్రూతోపాటు మరికొంతమంది నాయకులు లాహోర్‌లో ఒక సభ చేసి 'మన దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించుకోవాలి' అని ప్రతిజ్ఞ చేశారు. దీనికి గుర్తుగా మన రాజ్యాంగం అమలు జరపడానికి జనవరి 26వ తేదీనే ఎన్నుకున్నారు.

పీటర్ : మన రాజ్యాంగాన్ని ఎవరు రూపొందించారు సార్?

@KTBS
NOT TO BE REPUBLISHED

| | | |
|---|---|---|
| ప్రధానోపాధ్యాయులు | : | పిల్లలూ! పాఠశాలలో గణతంత్ర దినోత్సవం జరపడానికి మీరు ఎలా సంఘం ఏర్పాటు చేసుకున్నారో అలానే రాజ్యాంగం తయారు చేసుకోడానికి సంఘం చేసుకుని దానికి నాయకునిగా బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని నియమించారు. సంఘంలోని వారందరూ చర్చించి రాజ్యాంగాన్ని తయారుచేశారు. అందువల్లనే ఆయనను మన రాజ్యాంగ శిల్పి అంటారు. ఇలా సొంత రాజ్యాంగాన్ని తయారుచేసుకొని మనదేశం గణతంత్ర దేశంగా రూపొందింది. అర్థమైందా? |
| పిల్లలు | : | అర్థమైంది సార్! |
| ప్రధానోపాధ్యాయులు | : | అయితే మనం రేపు కలుసుకుందాం. అప్పుడు, నిఖిల్ సంఘం ఎలా పనిచేస్తుందో ఒకసారి చూద్దాం. |

(మరుసటిరోజు సమావేశం)

| | | |
|---|---|---|
| ప్రధానోపాధ్యాయులు | : | నిఖిల్ అంతా సిద్ధమేనా? |
| నిఖిల్ | : | సిద్ధమే సార్! |
| ప్రధానోపాధ్యాయులు | : | ఏఏ అంశాలను తయారుచేశారో చెప్పండి? |
| నిఖిల్ | : | రుద్రమదేవి జట్టు : అలంకరణను; పొట్టి శ్రీరాములు జట్టు : వినోద కార్యక్రమాలను; నేతాజీ జట్టు: ఆటలు పోటీలను నిర్వహిస్తున్నారు. అన్ని జట్ల నుంచి ఒక్కొక్కరు చొప్పున వెళ్ళి ముఖ్య అతిథులైన పంచాయితీ అధ్యక్షుల్ని ఆహ్వానిస్తారు సార్! |

©KTBS NOT TO BE REPUBLISHED

ప్రధానోపాధ్యాయులు : సరే, కార్యక్రమం వివరాలు చెప్పు నిఖిల్.

నిఖిల్ : ప్రతి సంవత్సరం లాగానే జండా ఎగురవేస్తాం. ఉపన్యాసాలు, బహుమతుల ప్రదానం, వినోద కార్యక్రమాలు తరువాత మిఠాయిలు పంచి కార్యక్రమాన్ని ముగిస్తాం.

ప్రధానోపాధ్యాయులు : భలే, భలే! మీ ప్రణాళిక చాలా బాగుంది. అందరూ కలిసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి.

పిల్లలు : అలాగే సార్!

కొత్తపదాలు :

| | | | |
|---|---|---|---|
| ఆవరణం | నిర్ణయం | అతిథి | కార్యక్రమం |
| ప్రణాళిక | ప్రతిజ్ఞ | ఆహ్వానం | జయప్రదం |

వీటికి అర్థాలు తెలుసుకోండి.

ఈయేడు=ఈ సంవత్సరం; ఆవరణం=ప్రదేశం; నిర్ణయం=తీర్మానం; స్వేచ్ఛ=స్వతంత్రం; అతిథి=బంధువు, చుట్టం; ప్రణాళిక=కోరిన ఫలితాన్ని సాధించడానికి ఏర్పరుచుకొన్న ఆచరణ విధానం; వ్యవస్థ=నిర్ణీతమైన పద్ధతి; ప్రతిజ్ఞ= శపథం, ప్రతిన; అహ్వానం=స్వాగతం; జయప్రదం=విజయవంతం.

## అభ్యాసాలు

I. కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.

1. బాగా పనిచేసే పిల్లల్ని ఎంచుకుని ................ ఏర్పాటు చేసుకోండి.
2. నిఖిల్ ను .......................గా ఎన్నుకున్నారు.

@KTBS NOT TO BE REPUBLISHED

3. గణతంత్ర దినోత్సవాన్ని ............... తేదీన జరుపుకుంటాం.

4. లాహోర్ సభ ...................... న జరుపబడింది.

5. మన రాజ్యాంగ శిల్పి ...................

II. కింది పదాలకు ప్రకృతి వికృతులు తెలుసుకోండి.

1. ఉపాధ్యాయుడు - ఒజ్జ
2. కార్యం - కర్జం
3. ప్రతిజ్ఞ - ప్రతిన
4. ప్రశ్న - పన్నం

III. కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.

సంఘం ప్రణాళిక కార్యక్రమం

వేదిక ప్రదర్శన

@KTBS NOT TO BE REPUBLISHED

IV. కింది పదాలకు పర్యాయపదాలు తెలుసుకోండి.

1. అతిథి - బంధువు, యాచకుడు
2. ఉత్సవం - పండుగ, ఊరేగింపు
3. ఉత్సాహం - సంతోషం,
4. కార్యం - పని, హేతువు,
5. గ్రామం - ఊరు, పల్లె
6. గుర్తు - జ్ఞాపకం, ఆనవాలు

V. కింది పదాలకు బహు వచనాలు రాయండి.

ఉదా : విద్యార్థి - విద్యార్థులు

1. అతిథి -
2. ఉపాధ్యాయుడు -
3. ప్రణాళిక -
4. కార్యక్రమం -
5. సంవత్సరం -
6. పాఠశాల -

VI. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. గణతంత్ర దినోత్సవాన్ని ఎవరితో జరపాలని ఉపాధ్యాయులు నిర్ణయించారు?
2. లాహోర్ సభలోని వారందరూ ఏమని ప్రతిజ్ఞ చేశారు?
3. రుద్రమదేవి జట్టుకు ఏ పనిని అప్పగించారు?
4. ముఖ్య అతిథిగా ఎవరిని ఆహ్వానించారు?

VII. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

1. గణతంత్ర దినోత్సవం గురించి రాయండి.
2. జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవం జరుపుకోవడానికి గల చారిత్రక కారణమేమిటో తెలియజేయండి?
3. గణతంత్ర దినోత్సవం కార్యక్రమాలు తెలియజేయండి.
4. మీకు తెలిసిన ఒక జాతీయ పండుగ గురించి రాయండి.

@KTBS NOT TO BE REPUBLISHED

# 9. డా॥ కె. ఎల్. రావు



ఆంధ్ర జాతి గర్వించదగ్గ ప్రముఖులు అన్ని రంగాల్లోనూ ఉన్నారు. అలాంటి వారిలో ప్రముఖ ఇంజనీరుగా పేరెన్నికగన్న డాక్టరు కె. ఎల్. రావుగారు ఒకరు. వీరి పూర్తి పేరు కానూరి లక్ష్మణరావు. ఈయన విజయవాడ సమీపంలోని కంకిపాడు అనే గ్రామంలో క్రీ.శ 1920 జూలై, 15వ తేదీన జన్మించారు. వీరు చిన్నతనంనుంచి రామకృష్ణ పరమహంస, మహాత్మా గాంధీ, వివేకానందస్వామి వంటి మహాపురుషుల జీవితచరిత్రలు చదివి, వారిలా ఆదర్శంగా జీవించాలనుకొనేవారు.

డా॥ కె.ఎల్.రావుగారి ప్రాథమిక విద్యాభ్యాసం విజయవాడలో జరిగింది. ఇంటర్మీడియట్ మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో జరిగింది. ఆ తర్వాత మద్రాసులోని గిండి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ కోర్సు పూర్తిచేశారు.

తర్వాత వీరికి విశాఖపట్నం జిల్లా బోర్డులో సహాయక ఇంజనీరుగా ఉద్యోగం దొరికింది. ఒకసారి కంట్రాక్టరొకరు తన లోపాన్ని కప్పిపుచ్చుకోవటం కోసం రావుగారికి లంచం ఎర చూపాడు. రావుగారు కోపోద్రిక్తుడై అతని కంట్రాక్టును రద్దుచేస్తానని హెచ్చరించాడు. అదీ రావుగారి నిజాయితీ. అలాంటి నిజాయితీనే తన జీవితాంతరం అనుసరించారు. లంచం తీసుకోవడం పాపకార్యమనీ, అతి హీనమైనదనీ వారిఅభిప్రాయం.

కొంతకాలం తర్వాత రావుగారు తాను చదివిన గిండి ఇంజనీరింగు కళాశాలలో ఉపన్యాసకునిగా చేరారు. ఇంజనీరింగులో పరిశోధన చేయాలని కోరిక కలిగి ఇంజనీరింగు ఎం.యస్సీలో చేరాడు. పరిశోధనా విభాగం అధిపతి కె.సి.చాకే అనే గొప్ప ఇంజనీరు అప్పట్లో లండన్ విశ్వవిద్యాలయంలో పరిశోధన చేసిన వ్యక్తి. వారి పర్యవేక్షణలో తన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. రావుగారు ఆ సిద్ధాంత వ్యాసాన్ని ఇంగ్లండు పంపారు. అక్కడి ఇంజనీరింగు నిపుణులైన ఆండ్రూస్, ఆస్కార్, పేజర్, బెట్టో అనేవాళ్ళు దాన్ని చదివి ఆశ్చర్యపోయారు. ఇంజనీరింగులో పరిశోధన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించి డిగ్రీ పట్టా పొందిన భారతీయుల్లో రావుగారు ప్రథములు.

©KTBS NOT TO BE REPUBLISHED

మద్రాసు సెంట్రల్ స్టేషన్ 'కూనం నది' గట్టున ఉంది. మద్రాసు నగరం ఉత్తర, దక్షిణ ప్రాంతాలను కలిపే కీలకమైన వంతెన ఈ నదిపైన నిర్మింపబడి ఉంది. సముద్రపు ఉప్పు, గాలి ప్రభావం వల్ల ఆ వంతెన కింది భాగం కాంక్రీటు ఊడిపోయి ఇనుప కమ్ములు బయటపడ్డాయి. వంతెన బలహీనపడిందన్న భావంతో ప్రభుత్వం ఆ వంతెన మీద రాకపోకలు నిలిపివేసింది.

ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు పరిశీలించవలసిందిగా అప్పటి ముఖ్య ఇంజనీరు అయిన రావుగారిని కోరారు. రావుగారు వంతెనను నిశితంగా పరిశీలించి పథకం ఆలోచించాడు. అప్పుడప్పుడే కాంక్రీటు విద్యలో ప్రజ్ఞను సంపాదించుకున్న రావుగారు సన్నటి కంకరతో కాంక్రీటు తయారు చేయించి తుపాకీ గొట్టంలాంటి గొట్టాలతో కిలుంను గీకేసిన కమ్ములపైన ముందుగా పిచికారీ చేయించాడు. సిమెంటు బాగా మెత్తుకునేటట్లు చేశాడు. వంతెన బాగుపడింది. అప్పటి నుంచి వాహనాల రాకపోకలు నిర్భయంగా సాగాయి. దీనివల్ల రావుగారి కీర్తి దేశమంతటా వ్యాపించింది.

నాగార్జున సాగర్, కాటన్ బ్యారేజీ, ప్రకాశం బ్యారేజీ, శ్రీశైలం, ఇడుక్కి, కొయ్నా, భీమా, నర్మదా, బాక్రానంగల్ వంటి అనేక నదీలోయ ప్రాజెక్టుల రూపకల్పనలోనూ, నిర్మాణంలోనూ రావుగారికి ప్రవేశం ఉంది.

రావుగారు క్రీ.శ. 1961వ సంవత్సరం సార్వత్రిక ఎన్నికల్లో మొదటిసారి విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి తన ప్రత్యర్థిపై 20 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అప్పటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూగారి చేత విద్యుత్ శాఖకు మంత్రిగా నియమింపబడ్డారు. అటుతర్వాత లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీమతి ఇందిరా గాంధీలు ప్రధానులుగా ఉన్నప్పుడు కూడా రావుగారు అదే శాఖకు మంత్రిగా పనిచేశారు. మళ్ళీ 1967 సార్వత్రిక ఎన్నికల్లో రావుగారు విజయవాడ లోకసభ నియోజకవర్గం నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇది వారి మంచితనానికి, గొప్పతనానికి, నియోజకవర్గ అభివృద్ధికి, వారు చేసిన కృషికి తార్కాణం.

గతంలో కాటన్ ప్రభువు, మెకంజీలాంటి వాళ్ళు సూచించిన విధంగా గంగా కావేరి నదీ జలాలను కలపాలన్న రావుగారి కోరిక నెరవేరకుండానే ఈ మహనీయుడు తన 85వ యేట అంటే క్రీ.శ.1986, మే18వ తేదీన తుది శ్వాసవిడిచారు. మనకు భౌతికంగా ఆయన లేకున్నా, జల విద్యుత్ ప్రాజెక్టులు ఉన్నంత కాలం రావుగారు ప్రజా హృదయాలలో చిరంజీవులే.

© KTBS NOT TO BE REPUBLISHED

కొత్త పదాలు :

| | | |
|---|---|---|
| గుర్తించదగ్గ | పేరెన్నిక | ఇంటర్మీడియట్ |
| పరిశోధన | సిద్ధాంతవ్యాసం | కాంక్రీటు |
| ప్రత్యామ్నాయం | కిలుం | తార్కాణం |
| కంకర | ప్రమేయం | పిచికారీ |

వీటికి అర్థాలు తెలుసుకోండి.

పేరెన్నికగన్న =పేరుపొందిన; ఎర=ఆశ; కిలుం=ఇనుము వంటి లోహాలకు పట్టే తుప్పు, చిలుం; ప్రజ్ఞ= అనుభవం; తార్కాణం=ఉదాహరణ; పిచికారీ=యంత్రంతో చల్లడం.

NOT TO BE REPUBLISHED @KTBS

## అభ్యాసాలు

I. కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.

1. ఆంధ్రులు గర్వించదగ్గ ప్రముఖులు ................ లోనూ ఉన్నారు.
2. మద్రాసు సెంట్రల్ రైల్వే స్టేషన్ .................... గట్టున ఉంది.
3. డా॥ కె.ఎల్. రావుగారు ........................ శాఖకు మంత్రిగా నియమింపబడ్డారు.

II. కింది మాటలకు వ్యతిరేక పదాలు రాయండి.

1. ఇచ్చుకోవడం x
2. పాపం x
3. పూర్ణం x

III. కింది పదాలను కలిపి రాయండి.

1. జీవిత + అంతరం =
2. విద్య + ఆలయం =

IV. ఇలాంటి పదాలను మరి కొన్నింటిని రాయండి. (రెండు వైపుల నుండి ఒకటే)

పులుపు　　కలక　　మడమ

జలజ　　వలువ　　కరక

V. ఈ పాఠంలో వచ్చిన ఆంగ్ల పదాలను గుర్తించి, రాయండి.

ఉదా : హైస్కూలు

VI. కింది సంఘటనలను సంవత్సరాలతో జతచేయండి.

| | | |
|---|---|---|
| 1. రావుగారు మొదటిసారి ఎన్నికల్లో గెలుపొందారు | - | 1920 |
| 2. కంకిపాడులో రావుగారి జననం | - | 1967 |
| 3. రావుగారు తుది శ్వాస విడిచారు | - | 1961 |
| 4. రావుగారు ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు | - | 1986 |

VII. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. రావుగారి పూర్తి పేరేమిటి?
2. రావుగారి ఇంటిర్మీడియట్ చదువు ఎక్కడ జరిగింది?
3. సహాయక ఇంజనీరుగా రావుగారికి ఉద్యోగం ఎక్కడ దొరికింది?
4. ఎన్నికల్లో మొదటిసారి రావుగారు ఎంత మెజారిటీతో గెలుపొందారు?

VIII. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

1. రావుగారు తన చిన్నతనంలో ఎవరిలాగా జీవించాలనుకున్నారు?
2. రావుగారి నిజాయితీకి ఒక సందర్భం తెల్పండి.
3. రావుగారి ప్రమేయంఉన్న ఆనకట్టలను తెలియజేయండి.
4. రావుగారికి నెరవేరని కోరిక ఏది?

@KTBS NOT TO BE REPUBLISHED

# 10. నన్నయభట్టు

W9J8D4



నన్నయ

రాజమహేంద్రవరాన్ని రాజధానిగా చేసుకుని క్రీ.శ 1019 నుంచి 1061 వరకు రాజరాజ నరేంద్రుడనే చాళుక్య రాజు పరిపాలించాడు. అతని ఆస్థానంలో కవిగా, కులగురువుగా నన్నయభట్టు ఉండేవాడు. నన్నయ అంటే రాజరాజుకు ఎనలేని అభిమానం. చాళుక్యులు చంద్రవంశపు రాజులు. తన వంశంలో పూర్వీకులైన పాండవుల చరిత్రను రచింపజేయాలని రాజరాజు సంకల్పించాడు. ఈ బృహత్కార్యాన్ని నిర్వహించగలిగినవాడు నన్నయ మాత్రమే అని రాజరాజు నమ్మకం. రాజరాజు కోరికను మన్నించి నన్నయ ఈ అపూర్వ కార్యానికి పూనుకున్నాడు.

వైదిక సంస్కృతికి రామాయణ మహాభారతాలు మూలస్తంభాలు. ఇవి ధర్మం జయిస్తుంది, అధర్మం నశిస్తుంది అనే శాశ్వత సత్యాన్ని నిరూపిస్తాయి. ప్రపంచంలో మహాభారతమంత విస్తృతమైన ఇతిహాసం మరొకటి లేదు. ఇందులో లక్షా ఇరవై అయిదువేల శ్లోకాలు, పద్దెనిమిది పెద్ద పర్వాలు, వంద చిన్నపర్వాలు ఉన్నాయి.

నన్నయ భట్టు భారత రచన చేపట్టేనాటికి తెలుగులో ఎలాంటి గ్రంథాలు లేవు. తెలుగులో ఏదైనా రచన చేయాలంటే ఎలాంటి భాషను ఉపయోగించాలి? అనే విషయంలో స్పష్టతను ఇవ్వదలచాడు. దానిలో భాగంగా 'ఆంధ్రశబ్ద చింతామణి' అనే పేరుతో వ్యాకరణ గ్రంథాన్ని రచించాడు. ఈ వ్యాకరణ గ్రంథం ద్వారా తెలుగులో పదాలను ఉపయోగించాల్సిన విధానాన్ని రూపొందించాడు. ఇలా భాషకు ఒక స్పష్టతను, లక్షణాన్ని ఏర్పరచిన కారణంగా నన్నయను 'వాగనుశాసనుడు', 'శబ్దశాసనుడు' అని లోకం కీర్తించింది.

వ్యాకరణ రచన ద్వారా తెలుగు భాషకు ఒక స్పష్టతను అందించిన తర్వాత నన్నయభట్టు మహాభారత రచనకు పూనుకున్నాడు. అయితే 'తపస్సు ఒక్కడే చెయ్యాలి, అధ్యయనం ఇద్దరు చెయ్యాలి' అనే సామెత లోకంలో ఉంది. ఒక రకంగా భారతాన్ని రచించడం కూడా అధ్యయనంతో సమానమే. అందులోనూ తెలుగులో ఇది మొదటి రచన. అందుకే నన్నయ భారతం రచనలో తనకు

©KTBS NOT TO BE REPUBLISHED

స్నేహితుడు, సహాధ్యాయి అయిన నారాయణభట్టు సహాయం తీసుకున్నాడు. భారతంలో ఆది, సభా పర్వాలను, అరణ్య పర్వంలోని మూడు ఆశ్వాసాల వరకు రచించాడు. నేటికీ తెలుగులో లభిస్తున్న గ్రంథాలలో నన్నయ రాసిన మహాభారతమే మొట్టమొదటిది. ఇలా తెలుగు భాషలో మొదటిగా గ్రంథ రచన చేసిన కారణంగా నన్నయభట్టుని 'ఆదికవి'గా ఆంధ్రదేశం కీర్తించింది.

మహాభారత రచనలో సౌలభ్యం కోసం నన్నయ సంస్కృతంలో వ్యాసుని లాగానే భారతాన్ని 18 పర్వాలుగాను, వాటిని ఆశ్వాసాలుగాను విభజించాడు. ఈ పర్వాలలో కౌరవ, పాండవుల కథ ప్రధానంగా చెప్పడం జరిగింది. ఆ కథతోపాటుగా మాతృభక్తి, పితృభక్తి, గురుభక్తి, స్నేహం, దానగుణం త్యాగం మొదలైన అంశాలను కూడా నన్నయ చెప్పదలచాడు. అలాంటి అంశాలను చెప్పడం కోసం ఈ పర్వాలలో ఆఖ్యానాలు, ఉపాఖ్యానాలు పేరుతో కథలను చేర్చాడు. ప్రతికథలోను ఒక చక్కని సందేశాన్ని ఇచ్చాడు. ఇలాంటి సందేశాన్ని ఇచ్చే కథలను కూడా ప్రధాన కథకు అనుబంధంగా చేర్చడంవల్ల మహాభారతం సుసంపన్నమైంది.

నన్నయభట్టు తన కవిత్వ లక్ష్యాలను భారతకథలో స్పష్టం చేశాడు. కథ ప్రసన్నంగా ఉండాలన్నాడు. అక్షర రమ్యత ఉండాలన్నాడు. అతడు తనకు తాను 'నానారుచిరార్థ సూక్తినిధి' అన్నాడు. మహాభారతాన్ని అనువదించేటప్పుడు మూలాన్ని యథాతథంగా తెలుగులోకి తీసుకురావాలని నన్నయ అనుకోలేదు. సాధ్యమైనంత వరకు తెలుగు భారతాన్ని నన్నయ స్వతంత్ర కావ్యంగా తీర్చిదిద్దాడు. రాజరాజు కోరిన విధంగానే మూలంలోని అర్థం తెలుగులో వచ్చేటట్లుగా రచించాడు.

కావ్య మాధ్యమం విషయంలో కూడా నన్నయకు ఎన్నో సమస్యలు ఎదురయ్యాయి. సంస్కృత భారతం శ్లోకాల్లో ఉంది. కాళిదాసాది కవులు రాసిన మహాకావ్యాలు పూర్తిగా ఒక ఆశ్వాసం ఒక ఛందస్సులోనే రచింపబడ్డాయి. అయితే నన్నయకు ముందు కన్నడంలో పంప, పొన్న, రన్న అనే కవులు చంపూ కావ్యాలను రాశారు. వీటిలో రసానుగుణంగా వివిధ పద్యాలను రాస్తూ మధ్య మధ్య వచనం రాయడం ఉంటుంది. ఈ విధంగా రాయడాన్ని కన్నడ పాఠకులు హర్షించారు. కన్నడంలో అచిరకాలంలోనే పంపాదులు గొప్ప కీర్తి గడించారు. దాన్ని గమనించిన నన్నయ తాను కూడా మహాభారతాన్ని చంపూ పద్ధతిలోనే రచించాడు. దీన్ని తెలుగువారు కూడా ఆదరించారు.

© KTBS NOT TO BE REPUBLISHED

అనువాద విధానం విషయంలో నన్నయదే ఒరవడి. ఎందుకంటే కన్నడంలో పంపాదులు, తమిళంలో పెరుందేవనార్ భారతాన్ని రాసేటప్పుడు చాలా స్వతంత్రం వహించారు. అయితే సంస్కృత భారతాన్ని కన్నడ, తమిళ రచయితల కంటే దగ్గరగా తెలుగులో తీసుకురావాలని నన్నయ సంకల్పించాడు. అందువల్ల భారతం లాంటి ఇతిహాసాన్ని అనువదించడంలో మొదటిసారిగా నన్నయ ఒక మార్గాన్ని తనకు తానుగా నిర్మించుకోవలసి వచ్చింది.

వ్యాస మహాభారతంలో లక్ష శ్లోకాలు, అంటే దాదాపు రెండు లక్షల పంక్తులు ఉన్నాయి. ఇంత సుదీర్ఘమైన కావ్యం ప్రపంచంలోనే మరొకటిలేదు. దీన్ని దాదాపు సగానికి తగ్గించారు తెలుగు కవులు. మొత్తానికి తెలుగు భారతం మూలంలో సగం ఉంది.

మూలాన్ని సంక్షిప్తంగా అనువదించడం, అవసరమైన చోట్ల పెంచి రాయడం అన్నవి నన్నయ విధానంలో ముఖ్యమైనవి. కొన్నిచోట్ల మూలంలో లేని విషయాలను కల్పించి రాయడం, మూలంలో ఉన్నవాటిని మార్చి రాయడం కూడా కనిపిస్తుంది. నన్నయ ఇలాంటి మార్పులను కాలానుగుణంగా, ఆంధ్రుల సంస్కృతికి అనుగుణంగా, తన అభిరుచికి అనుగుణంగా చేశాడు. వీటి వల్ల తెలుగు భారతానికి వన్నె వచ్చింది. మూలానికి మెరుగు పెట్టినట్లయింది. నన్నయ తన రచనలో మొదట అర్థానికి, తరువాత శబ్దానికి ప్రాధాన్యం ఇచ్చాడు.

నన్నయ చేసిన అనువాదం తెలుగువారికి వరం. తెలుగులో మహాకావ్య రచన చేయడం సాధ్యమే అయినా, అది కూడా అత్యంత శ్రేష్ఠమైన రీతిలో రాయడం సాధ్యమని నన్నయభట్టు నిరూపించాడు. దీనివల్ల తర్వాతి తరం కవులకు ధైర్యం వచ్చింది. తెలుగులో గొప్ప కావ్య సంప్రదాయానికి నన్నయ ఒరవడి అయ్యాడు. ఇలా నన్నయభట్టు మొత్తం తెలుగు సాహిత్యానికే మార్గదర్శకుడయ్యాడు.

కొత్త పదాలు :

| | | | |
|---|---|---|---|
| సంకల్పించు | బృహత్కార్యం | నిర్వహించు | మన్నించు |
| స్పష్టత | సహాధ్యాయి | ఆదికవి | కీర్తించు |
| చంపూకావ్యం | సముచ్చయం | అనువాదం | అక్షర రమ్యత |
| ఒరవడి | | | |

© KTBS NOT TO BE REPUBLISHED

వీటికి అర్థాలు తెలుసుకోండి.

సంకల్పించు= అనుకొను, కోరుకొను; బృహత్కార్యం=గొప్ప కార్యం; నిర్వహించు=చేయు; మన్నించు=క్షమించు; స్పష్టత=మంచి అవగాహన; సహాధ్యాయి=తోటి విద్యార్థి; ఆదికవి=మొదటి కవి; కీర్తించు=పొగడు; చంపూకావ్యం=పద్య గద్యాలతో రచించిన కావ్యం.

## అభ్యాసాలు

I. కింది ఖాళీలను పూర్తి చేయండి.

1. వైదిక సంస్కృతికి రామాయణ మహాభారతాలు ................ వంటివి.
2. నన్నయభట్టును .............., ................ అని లోకం కీర్తించింది.
3. నన్నయభట్టు తనకు తాను ...................... అని చెప్పుకున్నాడు.
4. నన్నయభట్టు మొత్తం తెలుగు సాహిత్యానికే ....................... అయ్యాడు.
5. 'ఆంధ్రశబ్ద చింతామణి అనేది' ..................... గ్రంథం.

II. కింది ప్రకృతులకు వికృతులను రాయండి.

1. కావ్యం - 2. ధర్మం -

III. కింది పదాలను విడదీసి రాయండి.

1. బృహత్కార్యం - 2. సహాధ్యాయి -

3. నరేంద్రుడు - 4. మొట్టమొదట -

IV. కింది పదాలను కలిపి రాయండి.

1. పద్యం + గద్యం =

2. శబ్దం + అర్థం =

@KTBS NOT TO BE REPUBLISHED

V. కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.

1. స్పష్టత x
2. ధర్మం x
3. మొదట x
4. శబ్దం x

VI. కింది పదాలకు నానార్థాలు రాయండి.

1. నరేంద్రుడు 2. రాజు

VII. కింది మాటలతో సొంత వాక్యాలు రాయండి.

మన్నించు స్వీకరించు ఇతిహాసం సందేశం
కీర్తించు సంకల్పం నిరక్షకులు మాతృభక్తి

VIII. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. రాజమండ్రి అసలు పేరేమిటి?
2. రాజరాజ నరేంద్రుడి వంశస్థులెవరు?
3. తెలుగులో ఆది కవి ఎవరు?
4. మహాభారతంలో ఎన్ని పర్వాలు ఉన్నాయి?
5. నన్నయ సహాధ్యాయి ఎవరు?
6. తెలుగులో మొదటి వ్యాకరణ గ్రంథం ఏది?
7. నన్నయ మహాభారతంలో ఎన్ని పర్వాలు రాశాడు?

IX. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలతో జవాబులు రాయండి.

1. నన్నయకు 'వాగనుశాసనుడు', 'శబ్దశాసనుడు' అనే పేర్లు ఎందుకు వచ్చాయి?
2. నన్నయభట్టు కవిత్వ లక్ష్యాలు ఏమిటి?

©KTBS NOT TO BE REPUBLISHED